# పలువురికి ఎంసీఏ - తానా ఆర్థిక చేయూత




బాధితులకు ఆర్థిక సహాయం అందిస్తున్న నిర్వాహకులు

రేపల్లె, జూలై 21(ఆన్‌లైన్): ఎంసీఏ- తానా సంయుక్త ఆధ్వర్యంలో క్షతగాత్రులకు ఆర్థిక చేయూతను అందించారు. గురువారం ఎంసీఏలో జరిగిన కార్యక్రమంలో రైలు ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయిన తెనాలి ఇంజనీరింగ్ విద్యార్థి ఎన్.బ్రహ్మతేజ తండ్రి రంగారావుకు రూ.2.42లక్షలు అందచేశారు. చిట్టినేని శ్రీదేవి, వల్లమూడి రంగా, నూతక్కి వెంకట శివ, జంపాల శ్రీనివాస్ సంయుక్తంగా అందచేసిన ఆర్థిక సహాయాన్ని ఎంసీఏ - తానా ద్వారా పంపిణీ చేశారు. నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన గాదెల మురళీ తన గ్రామాభివృద్ధికి రూ.10.19లక్షల నగదు అందచేయనున్నట్లు ఎంసీఏ కార్యదర్శి డాక్టర్ వి.ప్రకాశరావు తెలిపారు. రేపల్లె పరిసర ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2.40లక్షలు గుత్తికొండ రవీంద్రనాథ్, తెనాలి, రేపల్లె ప్రాంతాల అభివృద్ధికి రూ.70వేలు అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రత్నాకర్‌బాబు, రాజశేఖర్‌బాబు, ఎంసీఏ ఎడ్యుకేషనల్ కార్యదర్శి ప్రభల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి
రేపల్లె జోన్
గుంటూరు | శుక్రవారం | జూలై 22, 2011